క్లుప్తంగా

సువార్త సభలకు రాజన్నదొరకు ఆహ్వానం



రాజన్నదొరను దుశ్శాలువాతో సన్మానిస్తున్న దండి శ్రీనివాసరావు, పాస్టర్ సువార్తరావు తదితరులు

సాలూరు: ఈ నెల 26,27 తేదీల్లో మండలంలోని దొర్లతాడివలసలో నిర్వహించనున్న సువార్త ఉజ్జీవ సభలకు మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొరకు నిర్వాహకులు పాస్టర్ జి.సువార్తరావు తదితరులు ఆహ్వానం పలికారు. ఈ మేరకు సోమవారం రాజన్నదొరను పట్టణంలోని ఆయన స్వగృహంలో కలిశారు. దొర్లతాడివలసలోని బేతేల్ చర్చిలో ఈ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వైఎస్సార్‌సీపీ పీఏసీ సభ్యుడిగా నియమితులైనందున రాజన్నదొరకు అభినందనలు తెలిపి దుశ్శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దండి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం



కరెంట్ వైర్లపై పడిన చెట్టుకొమ్మ

పార్వతీపురంటౌన్: పట్టణంలోని అన్న క్యాంటీన్ సమీపంలో జూనియర్ కళాశాల రోడ్డులో సోమవారం చింత చెట్టు కొమ్మ విరిగి కరెంట్ వైర్లపై పడింది. నిత్యం అన్న క్యాంటీన్, టీటైమ్, చర్చి జంక్షన్ ప్రాంతాల కారణంగా రహదారి రద్దీగా ఉంటుంది. ఉదయాన్నే ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. కరెంట్ వైర్లు రోడ్డుపై తెగిపోవడంతో కొన్ని వీధుల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. సిబ్బంది తక్షణమే స్పందించి మరమ్మతులు చేపట్టారు.

వృద్ధులకు చీరలు, స్టీల్ గ్లాసుల వితరణ



మహిళలు, వృద్ధులకు చీరలు పంపిణీ చేస్తున్న వృద్ధ మిత్ర కోఆర్డినేటర్, హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి

పార్వతీపురం రూరల్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా వృద్ధులు, మహిళలకు చీరలు, స్టీల్ గ్లాసులను హెడ్‌కానిస్టేబుల్, వృద్ధ మిత్ర కోఆర్డినేటర్ కృష్ణమూర్తి సోమవారం పంపిణీ చేశారు. పార్వతీపురం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కె.కృష్ణమూర్తి ప్రతి నెలా తన జీతంలో కొంతమొత్తాన్ని పేదల కోసం కేటాయించి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం అంబేడ్కర్ 134వ జయంతి సందర్భంగా పేద మహిళలు, వృద్ధులకు చీరలు, స్టీల్ గ్లాసులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎస్సై సత్యనారాయణ, డి.గురువులు, బొండపల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన పెంపొందించుకోవాలి



మాట్లాడుతున్న అగ్నిమాపకశాఖాధికారి రాజారావు

సాలూరు: అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన పెంపొందించుకోవాలని అగ్నిమాపక శాఖాధికారి రాజారావు అన్నారు. ఈ మేరకు సోమవారం పట్టణంలోని అగ్నిమాపక కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, వారం రోజుల పాటు వివిధ పాఠశాలలు, థియేటర్లు, కల్యాణ మంటపాలు, పెట్రోల్ బంక్‌లు తదితర ప్రాంతాల్లో అగ్నిమాపక వారోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. అగ్నిప్రమాదాల సమయంలో అప్రమత్తతపై అవగాహన పెంపొందిస్తామని తెలిపారు. ఈ మేరకు పాంప్లెట్స్‌ను ఆవిష్కరించారు. అనంతరం అగ్నిప్రమాదంలో మరణించిన అగ్నిమాపక సిబ్బందికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిబ్బంది, పలువురు ప్రజలు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

- ట్రాఫిక్ ఎస్సై పాపారావు

పార్వతీపురం రూరల్: ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ట్రాఫిక్ ఎస్సై పాపారావు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఆర్టీసీ కూడలి వద్ద వాహనాలను ట్రాఫిక్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. వాహన దారులు కచ్చితంగా హెల్మెట్ ధరించి వాహనానికి సంబంధించిన పత్రాలను తమ వద్ద ఉంచుకోవాలని సూచించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న చలానాలను సకాలంలో చెల్లించాలని వాహన దారులను కోరారు. చలానాలు అధిక మొత్తంలో పెండింగ్‌లో ఉన్న వాహనదారులు సమీపంలో ఉన్న మీ సేవలో చెల్లించాలన్నారు తనిఖీల్లో ఎస్సైతో పాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



సీతానగరం: లచ్చయ్యపేటలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రంవద్ద పూలమాలలు వేస్తున్న జెడ్పీటీసీ బాబ్జీ, ఎంపీటీసీ సింహాచలం, సర్పంచ్ కృష్ణ



సీతానగరం అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ త్రివిక్రమరావు, ఆర్ఐ శ్రీనివాసరావు, సర్పంచ్ జె.తేరేజమ్మ, ఉపసర్పంచ్ అరవిందకుమార్



సీతానగరం: రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాల వేస్తున్న పశుసంవర్ధక శాఖ ఎ.డి డాక్టర్ సీహెచ్ దీనకుమార్



పార్వతీపురం: పట్టణంలో అంబేడ్కర్ విగ్రహంవద్ద నివాళులర్పిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

అంబేడ్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

- రెండవ అదనపు జిల్లా జడ్జి దామోదర రావు
- జిల్లాలో వాడవాడలా అంబేడ్కర్ జయంతి



బలిజిపేట: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

పార్వతీపురంటౌన్:

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్.దామోదరరావు అన్నారు. అంబేడ్కర్ 134వ జయంతి సందర్భంగా పార్వతీపురం కోర్టు ప్రాంగణంలో అంబేడ్కర్ చిత్రపటానికి సోమవారం ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గణతంత్ర, ప్రజాస్వామిక దేశంగా భారత దేశాన్ని తీర్చిదిద్దడంలో అంబేడ్కర్ చేసిన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. దేశానికి అంబేడ్కర్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో న్యాయ అధికారులు, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలను విస్మరిస్తున్న కూటమి

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఇందిరా కాలనీ వద్దగల అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, అనగారిన వర్గాల ఆరాధ్య దైవమైన అంబేడ్కర్ జయంతి వేడుకలను నిర్వహించడం గర్వకారణమన్నారు. నాడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అంబేడ్కర్ ఆశయ సాధనకు అనుకూలంగా పరిపాలన సాగిస్తే నేడు కూటమి ప్రభుత్వంలో అంబేడ్కర్ ఆశయాలకు విరుద్ధంగా రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన కొనసాగిస్తూ ప్రజలను తీవ్రంగా వేధిస్తూ ఆరాచక పాలనను నేటి సీఎం చంద్రబాబు కొనసాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మూడు మండలాలు, పురపాలకసంఘం ప్రజాప్రతినిధులు మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్‌చైర్మన్ యిండుపూరు గున్నేశ్వరరావు, ఎంపీపీలు మజ్జి శోభారాణి, గుడివాడ నాగమణి, జెడ్పీటీసీలు అలజంగి రవికుమార్, మామిడి బాబ్జీ, బలగ నాగేశ్వరరావు, మూడు మండలాలు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, బొమ్మి రమేష్, బొంగు చిట్టిరాజు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బలగ శ్రీరాములు నాయుడు, పార్టీ జిల్లా ప్రతినిధులు, ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గ వివిధ విభాగాల అధ్యక్షులు, రాష్ట్ర విభాగాల ప్రతినిధులు, కౌన్సిలర్ సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



పార్వతీపురం టౌన్: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే జోగారావు



పార్వతీపురం టౌన్: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్. దామోదరరావు



బలిజిపేట: పెదపెంకి ఎస్సీ కాలనీలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న పాస్టర్ జోసెఫ్



పార్వతీపురం రూరల్: పట్టణ పోలీస్‌స్టేషన్ సిబ్బందితో కలిసి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎస్సై గోవింద



సీతానగరం: చినభోగిలిలో డాక్టర్ అంబేడ్కర్ విహం వద్ద నివాళులర్పిస్తున్న సర్పంచ్ కె.రాధ, ఎంఆర్‌పీఎస్ నాయకులు



మక్కువ: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మావుడి రంగునాయుడు



పార్వతీపురం టౌన్: అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకురాలు ఆర్.కృష్ణవేణి తదితరులు



పార్వతీపురం: రైల్వేస్టేషన్ సమీపంలో ఆలిండియా ఎస్సీ, ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అంబేడ్కర్ విగ్రహంవద్ద నివాళులర్పిస్తున్న రాజేంద్రకుమార్ తదితరులు



పార్వతీపురం: గిరిజన సామాజిక భవన్‌లో జన విజ్ఞానవేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంవీఆర్ కృష్ణాజీ

వైఎస్సార్‌సీపీ పంచాయతీ రాజ్ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్.రామకృష్ణ



నడిమింటి రామకృష్ణ

సీతానగరం: మండలానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు నడిమింటి రామకృష్ణను రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్రకార్యాలయం నుంచి ఉత్తర్వులు వచ్చాయి. మండలంలోని బల్లకృష్ణాపురం గ్రామానికి చెందిన రామకృష్ణ యువజన సేవా సంఘంలో రాజకీయ అరంగేట్రం చేసిన అనతి కాలంలో రెండు పర్యాయాలు గ్రామసర్పంచ్, చెరకు అభివృద్ధి మండలి చైర్మన్‌గా సేవలందించారు. రామకృష్ణ పార్టీకి అందిస్తున్న సేవలను గుర్తించిన మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సూచనల మేరకు పంచాయతీ రాజ్ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల పలువురు సర్పంచ్‌లు, పార్టీ నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి పని చేస్తానన్నారు. రాష్ట్రస్థాయి పదవి అలంకరించడానికి తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర విధానపరిషత్‌లో విపక్షనేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే సవరపు జయమణిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

రాజన్నదొరకు అభినందనల వెల్లువ



మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొరకు అభినందనలు తెలుపుతున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

సాలూరు: వైఎస్సార్‌సీపీ పొలిటికల్ అడ్వయిజర్ కమిటీ (పీఏసీ) సభ్యుడిగా నియమితులైన మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొరకు పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అభినందనలు తెలుపుతున్నారు. నాలుగుసార్లు ఎమ్మెల్యే, ఉపముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమశాఖామంత్రి పదవులు అలంకరించిన సీనియర్ నాయకుడైన రాజన్నదొరకు వైఎస్సార్‌సీపీ కీలకమైన బాధ్యతలు అప్పగించడంపై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఈ మేరకు సోమవారం రాజన్నదొరను పట్టణంలోని ఆయన స్వగృహంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కలిసి, దుశ్శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు దండి శ్రీనివాసరావు, మోకర లక్ష్మణరావు, వంగపండు అప్పలనాయుడు, గిరిరఘు, పీడిక సుదర్శనరావు, నూకయ్య, కల్యాణ్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంలో నవధాన్యాలు మొదటి ఘట్టం



నవధాన్యాల సాగు విధానంపై రైతులకు సూచనలు చేస్తున్న రీజనల్ అధికారి ప్రకాష్

సాలూరు రూరల్: ప్రకృతి వ్యవసాయంలో నవధాన్యాలు మొదటి ఘట్టం అని ప్రకతి వ్యవసాయ శాఖ రీజనల్ టెక్నికల్ అధికారి కె. ప్రకాష్ అన్నారు. ఈ మేరకు సోమవారం మండలంలోని మామిడిపల్లి గ్రామంలో నవధాన్యాల సాగు నేల తల్లికి బహుబాగు కార్యక్రమంలో ఆయన మట్లాడుతూ నవధాన్యాలతోనే ప్రకతి వ్యవసాయం మొదలవుతుందని చెప్పారు. నవధాన్యాలు ఖరీఫ్ సీజన్‌లో తొలకరి వర్షాలు పడే ముందు వేసుకునే విధానమని తెలియజేశారు. నవధాన్యాలు వేయడం వల్ల వివిధ రకాల మొక్కలనుంచి వివిధ రకాల పోషకాలు మొక్కల వేర్ల ద్వారా విడుదల వుతాయని తద్వారా భూసారం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ పి. యశోదమ్మ యూనిట్ ఇన్‌చార్జిలు వి.తిరుపతి నాయుడు,ఎస్ సత్యనారాయణ, ఐసీఆర్పీలు పార్వతి, సూరిబాబు రైతులు పాల్గొన్నారు.

క్రిస్టియన్, మైనార్టీలపై దాడులు అరికట్టాలి

- పాస్టర్ ప్రవీణ్ ఆత్మకు శాంతి చేకూరాలి



పట్టణంలో శాంతియుత ర్యాలీలో పాల్గొన్న క్రైస్తవ సోదరులు

పార్వతీపురంటౌన్: క్రిస్టియన్, మైనార్టీలపై జరుగుతున్న దాడులు అరికట్టాలని, ప్రభువు పరిచర్యల్లో భాగంగా ప్రాణాలర్పించిన పాస్టర్ ప్రవీణ్ పగడాల ఆత్మకు శాంతి చేకూరాలని జిల్లా క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం పార్వతీపురం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పాతబస్టాండ్ కూడలి నుంచి కలెక్టరేట్ వరకు శాంతియుత ర్యాలీ చేసిన అనంతరం ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ భారత దేశంలో మత సామరస్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు ఉందన్నారు. మైనార్టీ సంక్షేమ, భద్రతకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలను తీసుకురావాలని కోరారు. రాజ్యాంగంలో క్రైస్తవ మైనార్టీలకు కల్పించిన హక్కులు, భద్రతను పటిష్టంగా అమలు చేయాలని, న్యాయం, చట్టాలను క్రైస్తవ సంఘాలు ఎప్పుడూ గౌరవిస్తున్నాయన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల ప్రమాదవశాత్తు చనిపోయారని, డీజీపీ చెప్పారని ఏదిఏమైనా పాస్టర్ ప్రవీణ్ కుటుంబానికి క్రైస్తవ సంఘం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు.


చట్టాలకు అనుగుణంగా అధికారులు నడుచుకోవాలి



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ బి.ప్రమీల తదితరులు

పాచిపెంట: చట్టాలకు అనుగుణంగా అధికారులు నడుచుకోవాలని ఎంపీపీ బి.ప్రమీల అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేడ్కర్ రాజ్యాంగానికి బదులు రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోందన్నారు. అందుకు ఉదాహరణ దళిత గిరిజనులపై జరుగుతున్న దాడులు, అక్రమంగా చిరుద్యోగుల తొలగింపులే నిదర్శనమన్నారు. అధికారులు చట్టాలను ఉల్లంఘించి, మంత్రి ఆదేశాల మేరకు పనిచేస్తే, భవిష్యత్తులో అంబేడ్కర్ రాజ్యాంగం అమలు చేసి అలాంటి వారిపై చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు పాచిపెంట వీరంనాయుడు, స్థానిక ఎంపీటీసీ దండి ఏడుకొండలు, ఎంపీడీవో బీబీజే పాత్రో తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



రాజారావుతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జోగారావు

పార్వతీపురం రూరల్: మండలంలోని పెదబొండపల్లి గ్రామ సర్పంచ్ భర్త సవరపు రాజారావు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సోమవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. స్థానిక మండల నాయకులతో కలిసి వెళ్లిన ఆయన రాజారావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. అనంతరం కార్యకర్తలతో మాట్లాడుతూ స్థానిక సమస్యలను గుర్తించి ప్రజలకు అండగా నిలవాలని కోరారు. సమస్యలపై ప్రజలు కార్యకర్తలు, నాయకులను సంప్రదిస్తే అవసరమైన సలహాలు, సూచనలు చేసి సమస్యకు పరిష్కార మార్గం చూపాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషిచేయాలి



రాష్ట్ర అనుబంధ విభాగాల్లో నియమితులైన వారిని సత్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే జోగారావు

పార్వతీపురంటౌన్: వైఎస్సార్‌సీపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు కోరారు. ఈ మేరకు రాష్ట్ర అనుబంధ విభాగాల్లో నియమితులైన వారిని సోమవారం ఆయన సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీతానగరం మండలానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు నడిమింటి రామకృష్ణ, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ కార్యదర్శిగా, బొన్నాడ శివకుమార్, రాష్ట్ర విద్యార్థి విభాగం సంయుక్త కార్యదర్శిగా నియమితులు కావడం అభినందనీయమన్నారు. సీతానగరం మండల పార్టీ ఉపాధ్యక్షుడిగా బుడితి గౌరునాయుడు, పార్వతీపురం పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు గండి భాగ్యలక్ష్మి, రాష్ట్ర ఎస్సీసెల్ విభాగం కార్యదర్శిగా నియమితులైనట్లు తెలిపారు. అంతా కలసి పార్టీ బలోపేతానికి కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కష్టసమయాల్లో కేడర్‌కు అండగా ఉంటాం

పార్వతీపురం రూరల్: మండలంలోని బుదురువాడ పంచాయతీ టేకులోవ పంచాయతీ సర్పంచ్ యర్రప్పదొర అనారోగ్యంతో ఇటీవల మృతిచెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సోమవారం వారి నివాసానికి వెళ్లి ఆయన కుటుంబాన్ని ఓదార్చారు. కష్ట సమయాల్లో పార్టీని నమ్ముకున్న కేడర్‌కు వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని జోగారావు ధైర్యం చెప్పారు. అనంతరం అక్కడికి వచ్చిన గ్రామస్తులతో జోగారావు మాట్లాడి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

సామూహిక మరుగుదొడ్లు అవసరం



సామూహిక మరుగుదొడ్లను ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్ జగన్నాథం

బలిజిపేట: మరుగుదొడ్లు నిర్మించుకోలేని వారి సౌలభ్యం కోసం సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం ఎంతో అవసరమని చిలకలపల్లి మాజీ సర్పంచ్ ఎస్వీ జగన్నాథం మాస్టారు అన్నారు. ఈ మేరకు చిలకలపల్లిలోని ఇందిరానగర్ కాలనీలో స్కోప్, ఫాంటలీస్ సంస్థల సహకారంతో నిర్మించిన సామూహిక మరుగుదొడ్లు, శుద్ధజల ప్లాంటు, సామాజిక భవనాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలు ఎంతో పరిశుభ్రంగా ఉంచుకోవడం, తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రజలకు ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సుందరరావు, జెడ్పీటీసీ ఎ.రవికుమార్, దాసరి కార్పొరేషన్ మాజీ చైర్‌పర్సన్ రమాదేవి, స్వచ్ఛభారత్ కన్సల్టెంట్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

పార్వతీపురం రూరల్: వేసవి తీవ్రత దృష్ట్యా గ్రామంలో తాగునీటి ఎద్దడి లేకుండా అవసరమైన చర్యలను చేపట్టనున్నట్లు చినబొండపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గండి శంకరరావు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం మండలంలోని చినబొండపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి అనూరాధ నేతృత్వంలో రామాలయం వద్ద గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో బోర్లు, పారిశుద్ధ్యం, విద్యుత్ దీపాల నిర్వహణ, అభివృద్ధి పనులపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. గ్రామసభలో వచ్చిన సమస్యలను గుర్తించి పరిష్కారం దిశగా చర్యలు చేపడతామని సర్పంచ్ శంకరరావు అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా సచివాలయ సిబ్బందితో కలిసి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రామాలయం వద్ద పారిశుద్ధ్యానికి సంబంధించిన కళాజాతా ప్రదర్శనను తిలకించారు.